News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :49 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 6, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కేసీఆర్ కుటుంబానికి రూ.2లక్షల కోట్ల ఆస్తులున్నాయ్!



- చిట్టా మొత్తం ఉంది.. బయటపెడతా.. సీబీఐతో విచారణ జరిపిస్తాం
- ధరణి, కాళేశ్వరం పేర్లతో రాష్ట్రాన్ని నాశనం చేశారు
- కేసీఆర్ ఈ యాత్రలు కాదు.. తిహాడ్ జైలు యాత్ర చేయాలి
- ఆయన స్థానంలో నేనుంటే కచ్చితంగా ఉరి వేసుకునే వాణ్ని
- నేను తప్పు చేసి ఉంటే పదేళ్లు చర్యలు తీసుకోకుండా ఏం చేశారు?
- నేను కాంట్రాక్టర్‌ను అని రుజువు చేస్తే మంత్రి పదవి వదిలేస్తా
- నా పేరు వాడుకుంటే బతకలేరు.. రాజకీయంగా తొక్కుకుంటూ పోతా
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఒక్క సీటూ రాదు: మంత్రి కోమటిరెడ్డి
- చిట్టా నా దగ్గర ఉంది: మంత్రి కోమటిరెడ్డి

వివరాలు 2లో..

## తొలి తెలుగు టీవీ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్నుమూత



- రెండు రోజుల క్రితం గుండెపోటుకు గురైన శాంతిస్వరూప్
- యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత
- తెలుగు ప్రజల మనసుల్లో శాంతిస్వరూప్ ది చెరగని స్థానం

సీకే న్యూస్ హైదరాబాద్ : తొలి తెలుగు టీవీ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్నుమూశా రు. హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను

వివరాలు 2లో..

# ఎన్నికల తర్వాత 10 వేల మందితో మేడిగడ్డ ముట్టడి



- రైతు సమస్యల పరిష్కారానికి సర్కారు మెడలు వంచుతా
- ఇది అసమర్థ, అవివేక, చవట ప్రభుత్వం 4 నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగం చేస్తారా!?
- ఈ దద్దమ్మలకు చేతకాకపోతే వాళ్లను పండబెట్టి తొక్కి అయినా మేడిగడ్డ
- నుంచి నీటిని విడుదల చేస్తా
- మేడిగడ్డలో 10 వేల మందితో ధర్నా
- పంటకు రూ.500 బోనస్ ఇవ్వకపోతే కొరికి చంపుతారు
- రుణ మాఫీ అమలుపై స్పష్టత ఇవ్వాలి
- లేకపోతే, సర్కారును వెంటాడతాం
- నేతన్నల సమస్యలపై రాష్ట్రమంతా
- రణరంగం చేసి ఫుట్‌బాల్ ఆడ్తం: కేసీఆర్
- ఇది అసమర్థ, అవివేక, అర్భక, చవట ప్రభుత్వం : కేసీఆర్
- కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ఎండిన పంటల పరిశీలన

రైతులకు నీళ్లు అందించాలని కాళేశ్వరం స్పీడ్‌గా కంప్లీట్ చేశాం. పైనుంచి అధిక వర్షం రావడంతో కోమటిరెడ్డి కంపెనీ కట్టిన మిడ్ మానేరు కట్ట ఆనాడు కొట్టుకుపోయింది. కోమటిరెడ్డిని జైల్లో పెట్టాలనుకుంటే మేం పెట్టకపోయే వాళ్లమా!?

అడ్డమైన హామీలూ ఇవ్వడంతో మీకు 1.8 శాతం ఓట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. మేం ఔట్ కాలేదు. లత్కోర్ హామీల కారణంగా స్వల్ప ఓట్లే ఎక్కువ వచ్చాయి.

సీకే న్యూస్ హైదరాబాద్ : "ప్రస్తుత ప్రభుత్వ తెలివితక్కువ, అసమర్థ, అవివేక, అర్భక, చవట విధానాల దరిద్రం వల్లనే నాశనానికి వచ్చింది. 2014కు ముందు తెలంగాణలో ఏ గోస, ఏ బాధ, ఏడ్పు పడ్డామో అవి మళ్లీ వచ్చాయి. కాలిపోయిన మోటార్లు, నీళ్ల ట్యాంకర్లు, ఎండిపోయిన పంటలు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, నీళ్ల కోసం ఎదురు చూపుల సీన్లు పునరావృతమయ్యాయి. ఇది ప్రకృతి విపత్తు కాదు. ప్రభుత్వం సృష్టించిన విపత్తు" అని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘాటుగా విమర్శించారు. తెలంగాణలో పంటలు ఎండని జిల్లా లేదని, నీళ్ల కరువు లేని ప్రాంతం లేదని, పాత తెలంగాణ మళ్లీ పునరావృతం అయిందని వ్యాఖ్యానించారు. నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని ఇంత ఆగం చేస్తారా అని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇగిలించిన పరిస్థితి ప్రజలది అయిందని అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని మొగ్ధుంపూర్, సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. రైతుల నుంచి ఎండిన పంటల వివరాలను తెలుసుకున్నారు. శాభాషపల్లి బ్రిడ్జి నుంచి నీటి మట్టం తగ్గిన మిడ్‌మానేరు ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. అనంతరం సిరిసిల్లలో విలేకరులతో మాట్లాడారు. నీటి నిల్వ సామర్థ్యం తెల్వని లత్కోర్‌లు, చవట దద్దమ్మలు రాజ్యమేలుతున్నారని, కాబట్టే ఈ పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువా!? మనుషులు తెచ్చిన కరువా!? కాంగ్రెస్ తెచ్చిన కరువా!? అని ప్రశ్నించారు. "కేసీఆర్ ఎల్లిండు. ఇక ఆగడు. ఎక్కడ రైతులకు కష్టం వచ్చినా గద్ద లెక్క వాలుతా. సమస్యలు పరిష్కారం అయ్యేలా మెడలు వంచుతా" అని హెచ్చరించారు.

వివరాలు 2లో..

## మీ మేనిఫెస్టోకు ఏమైనా విలువ ఉందా?

### రాహుల్ గాంధీకి హరీశ్ రావు బహిరంగ లేఖ



- మేనిఫెస్టో పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని... ఆ తర్వాత విస్మరించడం కాంగ్రెస్‌కు అలవాటే అన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ మోసాలను ఇప్పటికే పలుమార్లు చూశామని... లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మరోసారి మోసం చేయవద్దని సూచన
- బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని పార్టీలో చేర్చుకొని కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ ఇచ్చిందన్న హరీశ్ రావు
- అలాంటి కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకువస్తామని చెప్పడం విడ్డూరమన్న హరీశ్ రావు

వివరాలు 2లో..

## నా ఫోన్ ను కూడా ట్యాప్ చేశారు



- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గవర్నర్ జోక్యం చేసుకోవాలన్న కిషన్ రెడ్డి
- ట్యాపింగ్ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్
- ఈ వ్యవహారాన్ని బీజేపీ వదిలిపెట్టదని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్



- 'న్యాయ్ పాత్ర' పేరుతో మెనిఫెస్టో విడుదల చేసిన హస్తం పార్టీ
- మెనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ
- మోదీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

సీకే న్యూస్ హైదరాబాద్ : కాంగ్రెస్ శుక్రవారం 'న్యాయ్ పాత్ర' పేరుతో తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఈ మెనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. రాబోయే ఐదేళ్లకు తన విజన్ డాక్యుమెంట్‌ను హస్తం పార్టీ ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, చిదంబరం తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాగా, శనివారం పార్టీ జైపూర్, హైదరాబాద్‌లలో ఒక్కొక్కటి చొప్పున రెండు 'మేనిఫెస్టో లాంచ్ మెగా ర్యాలీలను' నిర్వహించనుంది. అయితే, ఈ గ్రాండ్ ఓల్డ్ పార్టీ ఇప్పటికే 25 హామీలను వెల్లడించిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో..

## ఈ నెల 7 నుంచి మళ్లీ ప్రచార బరిలోకి పవన్ కల్యాణ్

- పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న పవన్
- ఇటీవల ఎన్నికల ప్రచారం సందర్భంగా తీవ్ర జ్వరం
- చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లిన జనసేనాని
- పవన్ కోలుకున్నారంటూ జనసేన పార్టీ ప్రకటన



వివరాలు 2లో..

## సింగిల్ గా వస్తానన్న జగన్ ప్రతి ఎన్నికకు శవాలతో వస్తున్నారు

- 2014లో తండ్రి శవం, 2019లో బాబాయి శవంతో రాజకీయం అంటూ విమర్శలు
- ఇప్పుడు పెన్షనర్లను వాడుకుని లబ్ధి పొందాలని కుట్ర అంటూ ఫైర్
- జగన్ రెడ్డి గొప్ప నటుడు అంటూ వ్యాఖ్యలు



వివరాలు 2లో..

# ఎన్నికల తర్వాత 10 వేల మందితో మేడిగడ్డ ముట్టడి

- మొదటి పేజి తరువాయి

ఎండిన పంటకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'ఇప్పుడు ఉన్నోళ్లకు కాళేశ్వరం గురించి తోక తెల్వదు. తొండం తెల్వదు. ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎన్ని పంప్‌లు ఉన్నాయో వీళ్లకు తెలుసా!? ప్రాజెక్ట్‌లో చిన్న చిన్న లోపాలు జరుగుతాయి. వాటిని భూతద్దంలో పెట్టి చూపుతున్నారు. ఇప్పటికీ కాళేశ్వరంలో ఏదో వెంట్రుక దొరుకుతుందనే ఉద్దేశంతో ఉన్నారు. తెలివితక్కువతనంతో 50 టీఎంసీల నీళ్లు వదిలేశారు. కేసీఆర్‌ను బద్‌నాం చేయాలనే కుట్రతోనే నీళ్లు పోయేలా చేశారు" అని తప్పుబట్టారు. ఈ దద్దమ్మలకు చేతగాకపోతే గోదావరిలో నీళ్లు వచ్చే సమయంలో 50 వేల మంది రైతులతో కలిసి వెళ్లి.. వీళ్లను పండబెట్టి తొక్కి అయినా మేడిగడ్డ నుంచి నీళ్లను పంపుతానని అన్నారు. కరీంనగర్ జిల్లాలో నాలుగు సజీవ ధారలు సృష్టించామని, వాటి ఫలితాలను కరీంనగర్ ప్రజలు అనుభవించారని కేసీఆర్ గుర్తు చేశారు. 15 నుంచి 20 లక్షల ఎకరాల మధ్య పంటలు ఎండిపోయాయమని లెక్కలు చెబుతున్నారని, ఇందుకు నీటి నిల్వ గురించి తెలియకపోవడం ఒక కారణమైతే.. పాత బోర్లతోనైనా పంటను రక్షించుకుందామంటే నాణ్యమైన కరెంట్ లేకపోవడం మరో కారణమని తప్పుబట్టారు. మోటార్లు కాలిపోయి ప్రభుత్వ వైఫ్యలంతోనే పంటలు ఎండిపోయాయని విమర్శించారు. కొంతమంది మంత్రులు తమను బద్‌నాం చేస్తున్నారని, అది శుద్ధ తప్పని చెప్పారు. తమ హయాంలో 25 జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ కురిసిందని, అక్కడ కూడా ఈ పరిస్థితులు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థత, వైఫల్యం తప్ప వేరే కారణం లేదన్నారు. "నాలుగు మాసాల వరకూ ఏమీ అనలేదు. కొత్త ప్రభుత్వానికి టైం ఇవ్వాలని ఊరుకున్నా. వాళ్లు ఎన్ని పిచ్చి ఆరోపణలు చేసినా.. వాళ్లకు తొత్తులుగా ఉన్న మీడియాతో అడ్డగోలుగా వార్తలు రాయించినా మాట్లాడలేదు. ఎండిన పంటలు చూడడానికి సూర్యాపేట జిల్లాకు పోగానే కాలువలకు నీళ్లు వచ్చాయి. మళ్లీ బస్ పోగానే వాపస్ పోయాయి. కరీంనగర్‌కు వస్తున్నానంటే మొత్తం కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరం పంప్‌లను ఆన్ చేసి వరద కాలువకు నీళ్లు వదిలారు. అయినా.. సీఎం సిగ్గు లేకుండా కేసీఆర్ ముందే చెప్పాలని అంటాడు. సీఎం నువ్వా, నేనా!?" అని ఎద్దేవా చేశారు.

**బోనస్ ఇవ్వకపోతే కొరికి చంపుతారు**

కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై కేసీఆర్ నిలదీశారు. బ్యాంకులతో మీటింగ్ పెట్టి రుణ మాఫీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటకు రూ.500 బోనస్ ఇవ్వకుంటే కొరికి చంపుతారని అన్నారు. "అగ్రస్ పాటపాడినట్లే జల్దీ రుణాలు తెచ్చుకోండి. డిసెంబరు 9న మాఫీ చేస్తానని చెప్పి నాలుగు నెలలు అయ్యింది. రైతు బంధు విషయంలో తొండి పెట్టారు. ఇస్తారా లేదా అనే కన్ఫ్యూజన్‌లో పెట్టారు. ఇంకా వంద శాతం ఇవ్వలేదు. దానిమీద ఓ పాలసీ లేదు. ధైర్యం లేదు. వెర్రి, తిర్రి వేషాల కారణంగా వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుంది. మిమ్మల్ని వేటాడి, వెంటాడి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చేస్తాం" అని స్పష్టం చేశారు. పంటకు బోనస్ ఇవ్వకపోతే వెంటాడతామన్నారు. గొర్రెల పంపిణీ లేదని, దళిత బంధు ఇవ్వడం లేదని తప్పుబట్టారు. కల్యాణ లక్ష్మికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారని, దీనిని ఇవ్వకపోతే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. వృద్ధాప్య పింఛనును రూ.4000 చొప్పున ఇంట్లో ఇద్దరికి ఇస్తామని చెప్పారని, దాని సంగతి ఏమైందని నిలదీశారు. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, సిగ్గు లేకుండా మళ్లీ నాలుగు హామీలు ఇచ్చారని, అన్నీ మోసాలేనని మండిపడ్డారు. దళితులు, యాదవులు, మహిళలు, వృద్ధులు, కొత్త రేషన్ కార్డుదారులు, రైతులు.. అన్ని వర్గాలనూ మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో 200 మంది రైతులు చనిపోయారని ఆరోపిస్తే.. 48 గంటల్లో జాబితా ఇమ్మన్నారని, నాలుగు గంటల్లోనే ఇచ్చామని, అయినా ఉలుకూ పలుకూ లేదని తప్పుబట్టారు. ఆయా కుటుంబాలను పరామర్శించాలని, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పాపం తగులుతుందని శపించారు. హైదరాబాద్‌లో రూపాయికి నల్లా ఇచ్చామని, ఇప్పుడు మళ్లీ ఎందుకు ట్యాంకర్ల దందా నడుస్తోందో చెప్పాలని కేసీఆర్ నిలదీశారు. దీము నెత్తురు ఉంటే హైదరాబాద్‌లో ట్యాంకర్లు ఫ్రీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. "ప్రజలకు తాగునీళ్లు అంటే తమాషాగా ఉందా? బంగారం లాంటి మిషన్ భగీరథ స్కీమ్‌ను ఎందుకు నడపడం లేదు!?" అని ప్రశ్నించారు.

**మేడిగడ్డలో పది వేల మంది రైతులతో ధర్నా**

మేడిగడ్డలో పది వేల మంది రైతులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపడతామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని మొగ్దుంపూర్, సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ఎండిన పంటలను పరిశీలించారు. రైతుల పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం అందించాలన్నారు. బండి సంపత్ పొలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్‌కు ఎండిన పంటలను చూపిస్తూ రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. అంతకుముందు, కరీంనగర్ జిల్లా రామగుడు మండలం వెదిర గ్రామంలో వరి గొలుసుతో స్వాగతం పలికిన రైతులతో కేసీఆర్ మాట్లాడారు. పంటల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

**నేత కార్మికుల సమస్యలపై రణరంగం చేస్తాం**

సిరిసిల్లలో రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాలు వంటి ఆర్డర్లతో చేనేత కార్మికులకు తాము ఉపాధి కల్పించామని, ఇప్పుడు మళ్లీ పాత రోజులే వచ్చాయని కార్మికులు చెబుతున్నారని కేసీఆర్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇవ్వాల్సిన రూ.300 కోట్ల బకాయిలు కూడా ఇవ్వడం లేదని చెప్పారని, హైకోర్టుకు వెళ్లయినా బకాయిలు ఇప్పిస్తామని చెప్పారు. "సిరిసిల్లలో మళ్లీ ఆత్మహత్యలు మొదలయ్యేట్లు ఉన్నాయని అంటే.. ఓ కాంగ్రెసోడు నిరోధ్‌లు, పాపడ్‌లు అమ్ముకుని బతకమని అన్నాడు. నిరోధ్‌లు అమ్ముకుని బతకాలా కుక్కల కొడుకుల్లారా!? మీరు మనుషులేనా? చేనేత కార్మికుల మనోభావాలు దెబ్బతీస్తారా!? చేనేత కార్మికులను మొన్నటిదాకా దొబ్బితిన్నారు.. దోచుకుతిన్నారని అంటారా దొంగ నా కొడుకుల్లారా" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్రమంతా రణరంగం చేసి ఫుట్‌బాల్ ఆడతామని, విడిచిపెట్టమని హెచ్చరించారు. చేనేత కార్మికులను నీచంగా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ కుటుంబానికి రూ.2లక్షల కోట్ల ఆస్తులున్నాయ్!

హైదరాబాద్, : కేసీఆర్ కుటుంబానికి రూ.2లక్షల కోట్ల ఆస్తులున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తుల తాలూకు చిట్టా అంతా తన దగ్గర ఉందని, దాన్ని బయటపెడతానని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీ ఆస్తులపై క్యాబినెట్‌లో చర్చించి.. తీర్మానం చేసి, సీబీఐతో విచారణ జరిపించి.. అందర్నీ జైలుకు పంపుతామని హెచ్చరించారు. కేసీఆర్ ఓ సన్నాసి అని, ఏజెంట్లను, బ్రోకర్లను నియమించుకుని ధరణి, కాళేశ్వరం పేర్లతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుమార్తె కవితకు దుబాయ్ లోని బూర్జ్ ఖలీఫాలోని 69వ అంతస్తులో ఫ్లాట్ ఉందని... గతంలో రూపాయికి లేని స్థాయి నుంచి, బూర్జ్ ఖలీఫాలో ఫ్లాట్ తీసుకునే స్థాయికి ఆమె ఎలా ఎదిగారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులను రికవరీ చేసి ప్రజలకు పంచుతామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ దీక్ష పేరుతో ఆస్పత్రుల్లో విటమిన్లు తీసుకున్నారని, ఆ విటమిన్లతో 50ఏళ్లు బతకొచ్చని చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ టీవీ చానల్‌తో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ సిరిసిల్లలో మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవన్నారు. తాను కాంట్రాక్టర్‌ను కాదని, కాంట్రాక్టర్‌ను అని రుజువు చేస్తే మంత్రి పదవిని వదులుకుంటానని స్పష్టం చేశారు. తాను మిడ్‌మానేరు ప్రాజెక్టులోని కట్ట కాంట్రాక్టులో తప్పు చేశానని కేసీఆర్ ఆరోపించా రని, మరి.. పదేళ్లుగా చర్యలు తీసుకోకుండా ఏం చేశారని నిలదీశారు. తెలంగాణ ఇస్తే పార్టీని కాంగ్రెసలో విలీనం చేస్తానని చెప్పి, చివరకు రాష్ట్రాన్ని కేసీఆర్ దోచుకున్నారని.. ఇపుడేమో కుక్కలు, నక్కలు, సన్నాసులని అంటున్నారని ధ్వజమెత్తారు. మద్యం విధానం కేసులో తన బిడ్డే అరెస్టరుతే గనక తాను కచ్చితంగా ఉరి వేసుకునేవాడినని అన్నారు. ఇపుడు కేసీఆర్.. రాజకీయ యాత్రలకన్నా, కూతురును చూసొచ్చేం దుకు తిహాడ్ జైలు యాత్ర చేస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆయన రాష్ట్ర ప్రజల కు క్షమాపణ చెప్పాలని, ఆస్తులన్నీ ప్రభుత్వానికి అప్పగించాలని అన్నారు. రేపో, మాపో కాళేశ్వరంపై నియమించిన కమిటీ విచారణకు వస్తోందని, ఆ కమిటీ రిపోర్టు రాగానే కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ అందరూ జైలుకు వెళ్తారని పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటూ గెలవదని చెప్పారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి కూడా తన పేరును ప్రస్తావించే హక్కే లేదని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అంటే నిప్పులాంటి వ్యక్తి అని అన్నారు. తన పేరును వాడుకున్నవారు బతకలేరని, రాజకీయంగా తొక్కుకుంటూపోతానని వ్యాఖ్యానించారు.

## విద్యార్థినులతో కలిసి ఫ్రూట్ జ్యూస్ షాప్ లో జ్యూస్ తాగిన కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో బిజీగా గడుపుతున్నారు. క్షణం తీరిక లేకుండా మొత్తం సమయాన్ని ప్రచారానికి వినియోగిస్తున్నారు. మరోవైపు ఎండలు మండిపోతున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ఎండల్లోనే ఆయన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తన ప్రచారం సందర్భంగా ఎండ వేడిమికి కాస్త విరామం తీసుకుని కొంత సమయాన్ని స్కూలు విద్యార్థినులతో కేటీఆర్ గడిపారు. ఓ ఫ్రూట్ జ్యూస్ షాపులో వారితో కలిసి పండ్ల రసాన్ని తాగారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నా ఫోన్ ను కూడా ట్యాప్ చేశారు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గవర్నర్ జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసి డబ్బులు వసూలు చేసినట్టు వార్తలు వస్తున్నాయని చెప్పారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఎన్నికల సమయంలో తన ఫోన్ ను కూడా ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వదిలి పెట్టినా... బీజేపీ వదలదని అన్నారు. రైతులకు కొత్త రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని విమర్శించారు.

# మీ మేనిఫెస్టోకు ఏమైనా విలువ ఉందా?

**హైదరాబాద్** :మేనిఫెస్టో పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయవద్దని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. మేనిఫెస్టో పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని... ఆ తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలు ఇప్పటికే పలుమార్లు చూశామని... లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మరోసారి మోసం చేయవద్దని కోరారు. తమ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని పార్టీలోకి చేర్చుకొని ఎంపీ టిక్కెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకువస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారని, ఆ తర్వాత చేతులెత్తేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మోసం చరిత్రలో చాలాసార్లు రుజువైందన్నారు. మీ నాయకత్వంలోనే 2004, 2009 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలన్నారు. ఆ రెండు సందర్భాల్లో అటు కేంద్రంలో, ఇటు తెలంగాణలో మీరే అధికారంలో ఉన్నారని గుర్తు చేశారు. కానీ ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారని... కానీ అమలు చేయలేని మేనిఫెస్టో ఎందుకని ప్రశ్నించారు. మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉందా? ఇప్పటి వరకు ఒక్క దానినైనా అమలు చేశారా? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? ఈసారి మీ మేనిఫెస్టోలో మాకు చెప్పిన మాటలకు చేతలకు ఏమాత్రం పొంతన లేదనే విషయం ఇప్పటికే రుజువైందన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూడా మీరు చెప్పడం లేదని విమర్శించారు. హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయడంపై శ్రద్ధ లేని మీకు కొత్త హామీలు ఇచ్చే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ప్రజలను మళ్లీ మళ్లీ మోసం చేయాలనుకుంటే మీ ఎత్తుగడలు సాగబోవని హెచ్చరించారు.

## తొలి తెలుగు టీవీ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ కన్నుమూత

- మొదటి పేజి తరువాయి

ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానల్ లో ఆయన వార్తలు చదవడం ప్రారంభించారు. టెలీ ప్రాంప్టర్ లేకుండా కేవలం పేపర్ చూసి పదేళ్ల పాటు ఆయన వార్తలు చదివారు. న్యూస్ రీడర్ గా తెలుగు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ పొందారు. రిటైర్ అయ్యేంత వరకు ఆయన వార్తలు చదువుతూనే ఉన్నారు. లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్ మృతి పట్ల రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. శాంతిస్వరూప్ భార్య రోజారాణి కూడా టీవీ యాంకర్ గా పని చేశారు. కొంత కాలం క్రితమే ఆమె కన్నుమూశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్

- మొదటి పేజి తరువాయి

దీనిని 'పాంచ్ న్యాయ్' లేదా న్యాయానికి ఐదు స్తంభాలు అని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. ఈ ఐదు స్తంభాలలో ఒక్కొక్క దాని కింద ఐదు 'గ్యారంటీలు' ఉన్నాయి. 'యువ న్యాయ్' (యువతకు), 'నారీ న్యాయ్' (మహిళలకు), 'కిసాన్ న్యాయ్' (రైతుల కోసం), 'శ్రామిక్ న్యాయ్' (కార్మికులకు) మరియు 'హిస్సేదారి న్యాయ్' (జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు). మెనిఫెస్టో విడుదల సందర్భంగా కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మాట్లాడుతూ.. మోదీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కొనసాగిస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే పేద మహిళలకు ఏడాదికి రూ. లక్ష అందిస్తామని తెలిపారు. కిసాన్ న్యాయ్ పేరుతో రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధర చట్టం తీసుకువస్తామన్నారు.

మరోవైపు అధికార బీజేపీ సైతం దాని మేనిఫెస్టో కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. 27 మంది సభ్యులు ఉన్న ఈ ప్యానెల్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.

# సింగిల్ గా వస్తానన్న జగన్ ప్రతి ఎన్నికకు శవాలతో వస్తున్నారు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి ఇవాళ టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఏపీలో పెన్షన్ల వ్యవహారం తీవ్ర రూపు దాల్చడంపై స్పందించారు. ప్రతి ఎన్నికకు సింగిల్ గా వస్తానని చెబుతున్న జగన్, ప్రతిసారి శవాలతో వస్తున్నారని ఎద్దేవా చేశారు. 2014లో తండ్రి శవాన్ని వాడుకున్నారు, 2019లో బాబాయి శవాన్ని వాడుకున్నారు, ఇప్పుడు పెన్షనర్లను వాడుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని నారా లోకేశ్ విమర్శించారు.

"జగన్ రెడ్డి గొప్ప నటుడు. 2019లో బాబాయిని లేపేశాడు, ఇప్పుడు పెన్షన్ పేరుతో వృద్ధులను చంపేందుకు సిద్ధపడ్డాడు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించడంతో పాటు పెన్షన్, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వాలంటీర్లతో ఇంటివద్దకే అందిస్తాం. చంద్రబాబునాయుడు 2019లో హామీ ఇవ్వకపోయినా పెన్షన్ ను రూ.1000 నుంచి 2 వేలకు పెంచారు.

జగన్ మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దు. జగన్ పాలనలో ఎన్నడూ లేని విధంగా బీసీ సోదరులపై 26 వేలకు పైగా అక్రమ కేసులు నమోదు చేశారు. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు అమర్ నాథ్ గౌడ్ అనే బాలుడ్ని పెట్రోల్ పోసి దారుణంగా చంపారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం.

అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకం పునరుద్ధరించి నాణ్యమైన పనిముట్లు అందజేస్తాం. గత టీడీపీ పాలనలో ఏనాడూ మైనార్టీలపై దాడులు జరగలేదు. రంజాన్ తోఫా, షాదీ ఖానాల నిర్మాణం, రంజాన్ సమయంలో మసీదుల మరమ్మతులకు నిధులు, దుల్హన్ పథకం, విదేశీ విద్య ద్వారా మైనార్టీలను ఆదుకున్నాం. మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. ఇప్పటికే 12 లక్షల కోట్ల అప్పు ఉంది. రేపు రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం అవసరం. అందుకే ప్రజలంతా కూటమిని ఆశీర్వదించాల్సిందిగా కోరుతున్నాం" అంటూ లోకేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేను ముఖ్యమంత్రి కావడం కొందరికి ఇష్టం లేదు

ప్రాజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విశాఖ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... 7 ప్రధాన అంశాలతో ఎన్నికలకు వెళ్తున్నామని చెప్పారు. మంచి పాలన కావాలనుకునే వాళ్లంతా ప్రజాశాంతి పార్టీకి ఓటు వేయాలని కోరారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖను రాజధాని చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖను వాషింగ్టన్ చేస్తానని చెప్పారు. తాను సీఎం అయితే రాష్ట్రానికి ప్రస్తుతమున్న రూ. 13 లక్షల కోట్ల అప్పు తీరిపోతుందని అన్నారు. తాను ముఖ్యమంత్రి కావడం కొందరికి ఇష్టం లేదని చెప్పారు. తాను ముఖ్యమంత్రి అయితే ఉత్తరాంధ్రలో ఏటా 2 లక్షల ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని కేఏ పాల్ అన్నారు. విశాఖను డ్రగ్స్, గంజాయి రహిత నగరంగా మారుస్తానని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కాకుండా కాపాడతానని తెలిపారు. తన పోరాటం కాణంగానే ఏప్రిల్ లో జరగాల్సిన ఎన్నికలు మేలో జరుగుతున్నాయని చెప్పారు.

# ఈ నెల 7 నుంచి మళ్లీ ప్రచార బరిలోకి పవన్ కల్యాణ్

:జనసేనాని పవన్ కల్యాణ్ ఇటీవల తీవ్ర జ్వరం కారణంగా పిఠాపురంలో ఎన్నికల ప్రచారాన్ని అర్ధంతరంగా ఆపుకుని హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆయన కోలుకున్న నేపథ్యంలో, మళ్లీ ప్రచార బరిలో అడుగుపెట్టనున్నారు. ఏప్రిల్ 7 నుంచి వారాహి విజయభేరి యాత్రను కొనసాగించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 7న అనకాపల్లిలో, ఈ నెల 8న ఎలమంచిలి నియోజకవర్గంలో నిర్వహించే సభలకు పవన్ హాజరవుతారు. ఈ నెల 9న పిఠాపురం నియోజకవర్గంలో ఉగాది వేడుకల్లో పాల్గొంటారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇక నెల్లిమర్ల, విశాఖ సౌత్, పెందుర్తి నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ను త్వరలోనే ఖరారు చేయనున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## సుస్థిర ప్రభుత్వం సమర్థ నాయకత్వం బిజెపి పార్టీకే సాధ్యం...

- పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం
- బిజెపి సీనియర్ నాయకులు పసుపు నూరి వీరేశం



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 05:సుస్థిర ప్రభుత్వం సమర్థ నాయకత్వం బిజెపి పార్టీకే సాధ్యమని పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం మని బిజెపి సీనియర్ నాయకులు పసుపు నూరి వీరేశం అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పది సంవత్సరాల పాలనలో జటిలమైన సమస్యలను పరిష్కరించడం జరిగింది.ఒకటి జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ ఎత్తివేసి జమ్మూ కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ కల్పించడం జరిగింది.రెండు సుప్రీంకోర్టు తీర్పుతో అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేపట్టడం జరిగింది మూడవది ముస్లిం మహిళలకు సంబంధించి ట్రిపుల్ తలాకు రద్దు చేయడం జరిగింది.అలాగే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది..దేశవ్యాప్తంగా దాదాపు 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల రూపాయల వైద్య సదుపాయం కల్పించడం దాదాపు 50 కోట్ల మందికి నెలకి ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం ఐదు సంవత్సరాలు పాటు రేషన్ షాపు ద్వారా ఇవ్వడం జరిగినది.రైతు సమన్ నిధి ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయలు ఇవ్వడం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పట్టణాలలో ఇండ్లకు రెండు లక్షల 50 వేలు రూపాయలు ఇవ్వడం అలాగే దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం దేశవ్యాప్తంగా 100 వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్లు ప్రవేశ పెట్టడం,విశ్వకర్మ ద్వారా 16 రకాల చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల రుణం ఇవ్వడం,దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనకబడ్డ వారికి విద్య ఉద్యోగ రంగంలో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం,ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్థ నాయకత్వం సుస్థిర ప్రభుత్వాన్ని అందిస్తున్న ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీదే,అదేవిధంగా ప్రపంచంలోనే ఒక అగ్ర నాయకుడిగా ఎదిగిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీది కావున ఏప్రిల్ లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో సుస్థిర ప్రభుత్వం సమర్థ నాయకత్వం కోసం భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వవలసిందిగా ఈ ప్రకటన ద్వారా కోరుతున్నాను...

## రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన లారీ ఓనర్ కం డ్రైవర్ ఆర్థిక సహాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,
రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన లారీ ఓనర్ కం డ్రైవర్ పిచ్చయ్యకు 83 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న మణుగూరు ఏరియా లారీ యజమానులు మరియు డ్రైవర్లు హెల్పర్లు..
ఇటీవల రామానుజవరం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి శాశ్వత అంగవైకల్యం ఏర్పడి దిక్కుతోచని స్థితిలో ఉన్న స్థానిక అశోక్ నగర్ కు చెందిన లారీ ఓనర్ కం డ్రైవర్ పిచ్చయ్యకు స్థానిక లారీ యజమానులు మరియు డ్రైవర్లు, హెల్పర్లు సంయుక్త ఆధ్వర్యంలో పిచ్చయ్య ఇంటి వద్ద పరామర్శించడంతో పాటు 83 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా లారీ యజమానులు మాట్లాడుతూ మోటార్ ఫీల్డ్ అంటేనే రక్తపు కూడు అని,నల్లని రోడ్లపై ఎర్రని రక్తపు ధారల జీవితమని తెలిసి కూడా మోటార్ ఫీల్డ్ లో పనిచేయటం అనేది ఒక మక్కువ అని ధైర్యం ఉన్నవాడే లారీ యజమానులు డ్రైవర్లు, హెల్పర్లుగా కొనసాగుతారని మోటారు రంగంపై అనుభవం ఉన్న పెద్దలు చెబుతారని అదే సమయంలో రోడ్డు ప్రమాదాల పట్ల కూడా ప్రతి లారీ ఓనర్ కమ్ డ్రైవర్, హెల్పర్లు అప్రమత్తంగా ఉండాలని తమ జీవితంతో పాటు తన కుటుంబం, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనాలు, పాద చారుల పట్ల కూడా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. పిచ్చయ్య త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా లారీ యజమానులు కమ్ డ్రైవర్లకు, హెల్పర్లకు 50 లక్షల జీవిత భీమా పథకాలు వర్తింప చేయాలని, ప్రమాదాలలో అంగవైకల్యం ఏర్పడిన యజమానులు మరియు డ్రైవర్ క్లీనర్లకు కుటుంబ పోషణ నిమిత్తం పెన్షన్ పథకం అమలు చేయాలని లారీ యజమానులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లారీ యజమానులు జున్నూరు వెంకన్న బాబు, స్వామి, , మిడిదొడ్ల నాగేశ్వరరావు, తూపూడి శ్రీనివాస్ రావు, కనకయ్య, లాలు, చింటూ, బాలకృష్ణ, నాగయ్య, వెంకన్న, దామల్ల లక్ష్మణ్, రవి , మురళి, వలి,సింహాలం,బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయండి..-సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శనివారం నాడు హైదరాబాద్ తుక్కగూడలో జరిగే జన జాతర భారీ బహిరంగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోకాళ్ళ పాపా రావు, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, కొమరం సురేష్, అత్తే సారయ్య, పూజారి వెంకన్న, ఎల్లబోయిన సత్యం, కరకపల్లి నాగేష్, భూక్య రాందాస్, కోరగట్ల విశ్వనాథం, దంచనాల రాజేంద్ర ప్రసాద్, సలువు బిక్షపతి, వగలబోయిన శ్రీనివాస, కేశవరవు తదితరులు పాల్గొన్నారు..

# జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు.
- అసమానతలు లేని సమాజ నిర్మాణంకోసం పరితపించిన జగ్జీవన్‌రామ్.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా.
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,కొత్తగూడెం : సంఘ సంస్కర్తగా, దళితుల పక్షపాతిగా బాబు జగ్జివన్‌రామ్ అందించిన సేవలు నేటితరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జర్జివన్ రామ్ 117వ జయంతిని శుక్రవారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జివన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యదయానికి అవిరాల కృషి సల్పిన మహాణీయుల్లో జగ్జీవన్‌రామ్ ప్రముఖుడన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా నిస్వార్థంగా సేవలందించారని, మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించు కున్నాడన్నారు.. నాలుగు దశాబ్ధాలుగా పార్లమెంటేరియన్‌గా ప్రజల పక్షాన వారి గళాన్ని వినిపించి ప్రజలు, నిమ్నజాతి సంక్షేమ కోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. అసమానతలు లేని సమాజ స్థాపనకోసం జగ్జీవన్‌రామ్ పరితపించాడని అన్నారు. అయన అందించిన సేదలకు గుర్తింపుగా దేశ ప్రజలు బాబూజీగా నామకరణం చేశారన్నారు. ఆయనను ఆదర్భంగా తీసుకొని కులరక్కసిని పారద్రోలేందుకు కృషి చేయాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను పరిరక్షించు కునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని గద్దెదింపితేనే జగ్జీవన్‌రామ్ కు ఘన నివాళులు అర్పించినవార మవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, నాయకులు నూనావత్ గోవిందు, సందెబోయిన శ్రీనివాస్, పుట్టి భాగ్యలక్ష్మి, షాహీన్స్ విజయలక్ష్మి, లింగేష్, జోనఫ్, దాట్ల శ్రావణ్‌కుమార్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహానేత డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వివిధ సంఘాల నాయకులు

- హక్కులు రూపొందించిన రైటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే...
- హక్కులు చట్టరూపం దాల్చేలా పోరాడిన ఫైటర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్...





చేగుంట ఏప్రిల్ 05 (సి.కె న్యూస్ ) తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూపకల్పన చేసి హక్కులు అందించడంలో కృషి చేశారు అన్నారు.
కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం చట్టసభల్లో పోరాడిన విధానం ఆయన ద్వారా పొందిన మేలు మర్చిపోలేనిది
అతి చిన్న వయసులోని ఎమ్మెల్యేగా మంత్రిగా 50 ఏండ్ల గొప్ప పార్లమెంటరీగా 30 ఏళ్లు కేంద్రమంత్రిగా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తూ ఓటమెరుగని మహానేతగా ప్రపంచ రికార్డు పొందిన వ్యక్తి హరిత విప్లవ సృష్టికర్త యుద్ధ రంగ వ్యూహకర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు
ఈ కార్యక్రమంలో. తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరసింహా రావు, జనరల్ సెక్రెటరీ గజ్జల కృష్ణ, వివిధ దళిత సంఘాల నాయకులు మల్లికార్జున గౌడ్, సర్గల రాములు, కాల కంటి సత్యనారాయణ, ప్రకాష్ పాస్టర్, మహమ్మద్ అప్సర్, మహేష్ యాదవ్, రవి ముదిరాజ్, బాయికాడి ఆంజనేయులు,రమేష్, పల్లెపాటి మాధవి, ఢిల్లీ పుష్ప, వివిధ నాయకులు మీడియా మిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఉండాలంటే మోడీని సాగనంపాలి .

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీని ఓడించడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ కూలీలకు విజ్ఞప్తి చేశారు సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసి ఈ పథకం లేకుండా చేయడానికి కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో పూర్తిగా నిధులు తగ్గించారని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న మోడీ ఉపాధి కూలీల గురించి పట్టించుకోవడంలేదని వచ్చే ఎన్నికల్లో మోడీని ఓడించడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని ఆయన కూలీలకు పిలుపునిచ్చారు ఉపాధి హామీ కూలీలు పని చేసి రెండు నెలలు అవుతున్న ఇంతవరకు కూలి డబ్బులు రాలేదని పనిచేసే ప్రదేశాల్లో టెంటు మంచినీళ్లు కనీస సౌకర్యాలు లేవని వేసవి అలవెన్స్ ఇవ్వడం లేదని పారా పలుకు తట్ట మంచినీళ్లకు డబ్బులు చెల్లించడం లేదని ఓరెస్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ప్రకటించిన విధంగా ప్రతి ఉపాధి హామీ కూలీకి 12,000 ఇవ్వాలని ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలని దండు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ నాయకులు షేక్ రంజాన్ బి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పనిచేస్తున్నారని మహిళల పట్ల మహిళల కూలీల పట్ల మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పెద్దలకు కోట్లు ఇచ్చే మోడీ కూలీలకు కూలి కూడా ఇవ్వటం లేదని విమర్శించారు అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా నందిపం నందిపం కుమారి కార్యదర్శిగా ఆకుల అనంతలక్ష్మి ఉపాధ్యక్షులుగా మరియమ్మ కారుమంచి మార్గని వరలక్ష్మి శ్యామల రాధా అపర్ణ సుమలత సువార్త గౌరీ యశోద లక్ష్మి రామారావు తడికమళ్ళ కృష్ణయ్య మజ్జమ్మ రాధా 200 మంది కూలీలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.భారత మాజీ ఉప ప్రధాని, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సత్తుపల్లి సంద్ర క్యాంపు కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ అద్దంకి అనిల్, గుంద్ర రఘు నాయకులూ మేకల నరసింహారావు, మాధురి మధు, పర్వతనేని వేణు, షేక్ పాషా, నడ్డి ఆనందరావు, వలి, శ్యాంసన్, మిద్దె శ్రీను, వల్లభనేని పవన్ జొన్నలగడ్డ శ్రీను, క్లబ్ వెంకన్న తదితరులున్నారు.

## బిజెపి కార్యాలయంలో గుమ్మనూరు జయరాం సమావేశం



5 ఏప్రిల్ గుంతకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)
బిజెపి స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటకల్ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. అనంతరం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జయరాం మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా తప్పక విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవనరామ్

- బి జె ఆర్ కమిటీ అధ్యక్షులు పుల్లారావు



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక బి.ఎస్. యన్.యల్.ఆఫీస్ ఎదురు గా ఉన్న బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,మాజీ ఉప ప్రధాని.బాబూ జగ్జీవనరామ్ విగ్రహం వద్ద,వారి117 జయంతి పురస్కరించుకొని బి.జె.ఆర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బి.జె.ఆర్.అధ్యక్షులు పుల్లారావు మాట్లాడుతూ, దేశంలో బడుగు బల హీనవర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవనరామ్ వంటి జాతీయ నాయకులు ఎనలేని కృషి చేసారు.అణగారిన వర్గాల వారు బాగుపడాలంటే , సరైన న్యాయం జరగాలంటే రాజ్యాధికారం వారి చేతుల్లోకి రావాలని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బలంగా కోరుకున్నారు.ఈ సూత్రం ను నమ్మి ఆచరించిన వారిలో బాబూ జగ్జీవనరామ్ ఒకరు అని అన్నారు.అనంతరం బి.జె.ఆర్.ఫౌండర్ కమిటీ అధ్యక్షులు ఇడుపులపాటి వెంకటేశ్వరరావు బి.జె.ఆర్ విగ్రహానికి గజమాలను వేశారు,కమిటీ న్యాయ సలహాదారు లాయర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడమ్స్ కేక్ కట్ చేసినారు.ఈ కార్యక్రమంలో బి. జె.ఆర్.కమిటీ అధ్యక్షులు ఎస్. పుల్లారావు,ప్రధానకార్యదర్శి జె.జగన్నాధం,ట్రెజరర్ ఐ.నాగేశ్వరరావు, ఎన్ బుచ్చయ్య, కె.బాలస్వామి, కె.వెంకటేశ్వరరావు, కిన్నెర వెంకటేశ్వరరావు, ఇనపనూరి.వెంకటేశ్వరరావు, ఎస్. సుధాకర్,ఎస్. వెంకటేశ్వరరావు, మేకల ప్రసాద్,సాదు సుధాకర్, కిన్నెర ఆనందరావు, దాసు,పియర్స్,పి.సురేష్,డి. ఏసురత్నం,కొచ్చెర్ల శ్రీనివాస్, కేవీ పి ఏస్ పోరాట కమిటీ జిల్లా సభ్యులు సర్వేశ్వర రావు,ఎమ్.పిచ్చియ్య,కిన్నెర వెంకటేశ్వరరావు, టి. అర్జునరావు, మోషే,పలు రాజకీయ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

- పునర్నిర్మాణ బాటలో 'మహా నాయకుడు
- డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 05** అణగారిన సామాజికవర్గం నుంచి ఉన్నత రాజకీయ పదవులు అధిరోహించినా నాయకునిగానే చరిత్రలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మిగిలారనీ తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు విజయభాస్కర్ అన్నారు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో టౌన్ హాల్ నందు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా టౌన్ హాల్ లో అధ్యక్షులు రెడపంగు రాము మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపంగా కాటమయ్య మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో రావూరి విజయభాస్కర్ మాట్లాడుతూ దళితజాతి విముక్తి

భారతదేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు, ఈదేశ పునర్నిర్మాణంతో జగ్జీవన్ రామ్ జీవితం ముడి పడిందని1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లాలోని చంద్వా గ్రామంలో ఆయన జన్మించారు. అంటరాని, అస్పృశ్యత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా, మేధావిగా రాణించారు. జగ్జీవన్ రామ్ 1922లో పాఠశాలలో చదువుతున్నప్పుడు కుండలో నీటిని తాగడానికి ఆధిపత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనం, అణచివేతకు గురైనారు. దళితులకు పాఠశాలల్లో ప్రత్యేక నీటి కుండను ఏర్పాటు చేయడంతో సహించలేక ప్రతి కుండను పగలగొట్టి నిరసన వ్యక్తం చేశారు. కుల వివక్షతపై ఆగ్రహంతో జగ్జీవన్ రామ్ స్కూల్లో అందరి కన్నా గొప్ప ప్రతిభను కనబరిచి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బిఎస్సి పట్టభద్రుడయ్యారు. కలకత్తా వచ్చిన ఆరు నెల్లోనే విల్లింగ్టన్ స్క్వేర్లో ముప్పై వేల మంది కార్మికులను కూడగట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయంతో సుభాష్చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి జాతీయ నాయకుల దృష్టికి ఆకర్షించారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడిదారీ గ్రంథాలతోపాటు ఇతర సోషలిస్టు సాహిత్యం అధ్యయనం చేశారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ళుతెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారు.

హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపంగా కాటమయ్య మాదిగ మాట్లాడుతూ

28 ఏళ్ళ వయస్సులోనే మొట్టమొదట 1936లో బీహార్ శాసనసభకు ఎమ్మెల్యేగా గెలవడంతోనే జగజ్జీవన్ రామ్ తన రాజకీయ జీవితం ప్రారంభించారనీ అంతేకాకుండా 1937లో బీహారు అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ నుంచి 14 రిజర్వుడు స్థానాలకు అభ్యర్థులను పోటీకి దింపి గెలిపించారు. దీంతో ఒక రాజకీయ నిర్ణయాత్మకశక్తిగా ఎదిగాడు.

టౌన్ అధ్యక్షులు రెడపంగు రాము మాట్లాడుతూ

బాబూ జగ్జీవన్రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మికశాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రి వంటి గొప్ప పదవులు అనుభవించారు.

వాస్తవంగా ఆయన ఈ దేశానికి ప్రధాని కావాల్సిన వ్యక్తి. కులం అనే నీడతో ఉప ప్రధాని పదవికే పరిమితమయ్యారు. అయినా కేంద్ర వ్యవసాయ ఆహార శాఖ మంత్రిగా దేశంలోని ఆహార సమస్యల పరిష్కారానికై హరిత విప్లవానికి నాంది పలికారనీ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ గుండె పంగు బాబు వస్కుల జయరాజ్ కుర్రి శ్రీను,బండారు శంకర్,వస్కుల భాస్కర్,కుర్రి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్గీవన్ రావ్ జయంతి



**తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి :**గూడూరు పట్టణంలోని ఆర్ అండ్ బి భవన్ సమీపంలో బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు వివిధ రాజకీయ పార్టీలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు యలపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అని ఆయన ఆశయాలను ఏపీ ఎంఆర్పిఎస్ ద్వారా ముందుకు తీసుకెళ్తామని చెప్పి అన్నారు. బిఎస్పి నాయకులు నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు అప్పట్లో రైల్వే రక్షణ వ్యవసాయ శాఖలలో అనేక మార్పులు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించారని ఈరోజు ఆయన్ని తలుచుకోవడం ఆయన జయంతికి నివాళులర్పించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిల్లకూరు వేమయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాకు కన్వీనర్ వంగపూరి పెంచలయ్య, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం, బిఎస్పి నాయకులు మీజూరు సుబ్రహ్మణ్యం, ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు కందిపాటి పౌల్, వేల్పూరు రవికుమార్, గోవింద శంకరయ్య, ఆదూరు దామోదరం, పోలేపల్లి రమణారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డా:బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 05 :**హుజూర్ నగర్ నియజకవర్గ పరిధిలోని వివిధ మండల కేంద్రంలో కుల సంఘాల నాయకుల అధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్ ఉద్యోగి బయ్యరపు రామారావు మాట్లాడుతూ ఆయన భారత తొలి ఉప ప్రధానిగా జాతికి చేసిన సేవలను కొనియాడారు.

ఇట్టి కార్యక్రమంలో నాయకులు హుజూర్ నగర్. కౌన్సిలర్ కస్థాల శ్రవణ్ కుమార్,మాజీ జెడ్పీటీసీ గల్లా.వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ చింతిరాల.నాగయ్య,మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్ మఠంపల్లి మండలం నుంచి దళిత నాయకులు దేవ పంగు ప్రసాద్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఏసు మల్ల రాములు టెక్నికల్ అసిస్టెంట్ మేడి బుంగయ్య సైదులు శ్రీను నరసయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు మీసాల.శరత్, మంద. వెంకటేశ్వర్లు ,మెళ్లచేర్వు.లక్ష్మయ్య,%ూాజూ% డైరెక్టర్ గుండే పంగు.బాబు, క్రాంతి,రవీంద్ర నాగేంద్ర బాబు ,యడవల్లి వీరబాబు,%ఎ% రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి.

- సహాయ ప్రాజెక్ట్ అధికారి (జనరల్) డేవిడ్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,** దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలు పెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని సహాయ ప్రాజెక్ట్ అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు.

శుక్రవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ 05 ఏప్రిల్ 1908 వ సంవత్సరంలో బీహార్ లోని వెనుకబడిన కులంలో పేద కుటుంబంలో జన్మించారు. పేరుందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంట్లో40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెషన్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించడానికి వెనకాడేదే లేదని పట్టుబట్టారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత గ్రామీణ, కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అటువంటి మహనీయుని మననం చేసుకొని మనమందరం మంచిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమములో డిటి అర్ ఓ ఏఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ పి ఓ(పవర్) మునిర్ పాషా, ఏటీడిఓ నరసింహరావు, డియస్ఓ ప్రభాకరరావు,పివిటిజి అదికారి నరేష్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ,మరియు వివిద విబాగలకు చెందిన పర్యవెక్షకులు,సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో కదలిరండి.-ఆలయ ఈఓ రమాదేవి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,**భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 17న జరగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపిన ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎల్ రమాదేవి. భక్తులు సీతారాముల కళ్యాణం వీక్షించడానికి 16 సెక్టార్లు ఏర్పాటు చేస్తామని, రెండున్నర లక్షల లడ్డూలు తయారు చేస్తామని, ఐదు లక్షల ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్ లు సిద్ధం చేస్తామని తెలిపిన ఈవో.

భక్తులంతా అధిక సంఖ్యలో భద్రాచలం వచ్చి సీతారాముల



కళ్యాణ మహోత్సవం వీక్షించి సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకోవాలని తెలిపిన ఆలయ ఈవో.

# పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,**పినపాక మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన చర్ప నర్సింహా రత్నం కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు స్కిడ్ అవ్వడం వలన రెండు కాళ్లు ఫ్రాక్చర్ అయ్యి ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

అదే గ్రామానికి చెందిన బడే సంతోష్ కొద్ది రోజులక్రితం ప్రమాదవశాత్తు పాము కాటు బారిన పడి చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన వ్యక్తినీ ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి.

- బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,** భారతీయ సమాజానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన కృషీవలుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశ పునర్నిర్మాణంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఇల్లందు సిఐ కరుణాకర్,మణుగూరు సీఐ సతీష్,ఆర్ఐలు రవి,సుధాకర్,కృష్ణారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలపై దాడిని ఖండించండి.

- మహిళలపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తివేయాలి: పి ఓ డబ్ల్యు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,** చంద్రయపాలెం ఘటన కు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆదివాసీ మహిళలపై దాడులు చేయడానికి లిప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు. ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా ఖండించారు. బుగ్గపాడు లోని దాడికి గురైన భారీత కుటుంబాలను పిఓడబ్ల్యూ బృందం పరామర్శించింది.అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రాయపాలెం భూమి విషయంలో రెవెన్యూ వారు గతంలో పట్టాలిచి ఉన్నారని విఎస్ఎస్ పేరుతో ఫారెస్ట్ వారు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు. అదే క్రమంలో పట్టాలు ఉన్న ఆదివాసీలు వెళ్లి ఈ భూమి మాది అని అడిగితే మహిళలపై మహిళా పోలీసులు లేకుండా పోలీసులు దాడి చేశారు దీనిలో కొంతమందికి గాయాలయ్యాయి, తిరిగి ప్రజల పైన కేసులు నమోదు చేశారు. కేసు నమోదైన వారిని చూస్తానికి వెళ్ళిన చంటి పిల్లలతో వెళ్లిన మహిళలని కనీసం చూడనివ్వకుండా మూడు రోజులపాటు స్టేషన్ చుట్టూ తిప్పుకున్నారని ఆమె అన్నారు. గ్రామాల నుండి రోజు కొంత మందిని పిలిచి కేసులు నమోదు చేయడానికి ఆమె తీవ్రంగా ఖండించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ఘటనపై ఉదాహరణ చేయాలని ఆదివాసి మహిళలకు న్యాయం చేయాలని మహిళలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆమె కోరారు ఇప్పటికైనా పట్టాలు ఉన్న వారికి భూములను తిరిగి ఇచ్చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సోమ వినోద,సరోజ, కాంతమ్మ, నాగలక్ష్మి,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహనీయుల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,**మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినారు .

ఈ జయంతి వేడుకల్లో పలువురు కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి పూలతో ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ కే వి రమణ మరియు గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు మాట్లాడుతూ అణిచి వేయబడిన వర్గాల రాజ్యాంగ హక్కుల కొరకై అంకితభావంతో పోరాడిన స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని, వారి సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తులో వారి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలియజేశారు .ఈ జయంతి వేడుకలో పాల్గొన్న మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు కన్వీనర్ కే వి రమణ, మంద నాగరాజు మాజీ ఎంపీటీసీ, జర్నలిస్టు శ్రీనివాస చారి , ఇరుగు ఈశ్వరరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్, కేసుపాక రమేష్ , అయ్యోరి శ్రీహరి, ఇసంపల్లి నరహరి , బండ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక రాంబాబు, మందా సంపత్, రాయల బతకయ్య, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

# నూతన విద్యా విధానం రద్దుకై సమరశీల పోరాటానికి సిద్ధం కండి

- నేడు ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం తారా సింగ్




**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆఫీసులో శుక్రవారం నూతన డివిజన్ కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందనీ సమస్యల సుడిగుండంలో విద్యారంగాన్ని పడేశారని ఆయన అన్నారు విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న నేటికీ సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీల బిల్స్ కాస్మోటిక్ చార్జీల యొక్క బిల్స్ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అనీ ఆయన అన్నారు యూనివర్సిటీలో చదువుతా ఉన్నట్టు విద్యార్థులకు ఫిలోసిప్స్ స్కాలర్షిప్స్ ఇవ్వక విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పైన దృష్టి పెట్టకుండా ప్రైవేటు విద్యారంగానికి భూతమిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్మించడం తగదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల్ని సమీకరించి సమరశీల పోరాటాల నిర్వహిస్తామని ఆయన అన్నారు అనంతరం కొల్లాపూర్ డివిజన్ నూతన కమిటీని జిల్లా కార్యదర్శి తార సింగ్ ఈ సందర్భంగా ప్రకటించారు నూతన అధ్యక్షులుగా తరుణ్ ప్రధాన కార్యదర్శిగా ఏ శివకుమార్ ఉపాధ్యక్షులుగా రామకృష్ణ భాను ప్రకాష్ నందకుమార్ సహాయ కార్యదర్శులుగా నితిన్ మంజునాథ్ సత్యనారాయణ కమిటీ సభ్యులుగా కార్తీక్ గణపతి భైరవ చంటి చరణ్ చందు కార్తీక్ జస్వంత్ శివకుమార్ స్వరాజ్ చందు లను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తొలగించిన అంగన్వాడి ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

- డి ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్లు భారతి సుగుణను అక్రమంగా విధుల నుండి తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ శుక్రవారం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని హమాలీలతో కలిసి భారతి సుగుణలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ అంగన్వాడీలను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో గల కోడేరు మండలం రాజాపూర్ గ్రామంలో అంగన్వాడి టీచర్ ఆయా ఇద్దరు గొడవపడ్డారని అంగన్వాడి సెంటర్లకు సిడిపిఓ తాళం వేస్తే ఆ అవమానం భరించలేక అంగన్వాడి భర్త గుండెపోటుతో మరణించడం జరిగింది. కొల్లాపూర్ ఎనిమిదో సెంటర్ అంగన్వాడి టీచర్ విధులు సక్రమంగా నిర్వహించట్లేదని ఆమెను తొలగించి అదే సెంటర్ ఆయా కు 20వేల రూపాయలు లంచం తీసుకొని ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. పెంట్లవెల్లి మండల కేంద్రంలో సిడిపిఓ వేధింపుల కారణంగా ఒక టీచర్కు పక్షవాతం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు ఉన్నాయి కాబట్టి ఐసిడిఎస్ అధికారులు ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వారి ఆదేశాల మేరకు ఇప్పటివరకు అన్ని పనులు తప్పకుండా నిర్వహిస్తున్నప్పటికీ జీవో 14 ఆధారం చేసుకుని వెంటవెంటనే మూడు మెమోలు ఇచ్చి వీరి పని సక్రమంగా లేదని చెబుతూ ఎటువంటి ఆధారం లేకుండా అక్రమంగా తొలగించారని అన్నారు ఎటువంటి విచారణ లేకుండా రాజకీయ కక్షలతో వీళ్లను తొలగించడం దుర్మార్గమని ఆయన అన్నారు రాజకీయ నాయకులు వారు తమ రాజకీయాలను చూసుకోవాలి తప్ప ఇటువంటి చిన్న ఉద్యోగులపై కక్షలు పెంచుకొని ఉద్యోగాల నుండి సస్పెండ్ చేయించడం దుర్మార్గమని ఆయన అన్నారు . వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో . సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, హమాలి నాయకులు సత్యం, లక్ష్మణ్, పక్కిరా, శీను బాలస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్....

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,** భద్రాచలం మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచల పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నటువంటి ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీల ను అమలు చేసి తెలంగాణ ప్రజల మన్నులను పొందాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల మనిషి మాజీ, మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ ని ఆర్థిక మెజార్టీ తో గెలిపించు కోవడం ద్వారా కేంద్రం నుంచి కూడా అభివృద్ధిని తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని సర్వనా సుందరంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలకు వివరించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,అన్నెం రామిరెడ్డి,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి,మద్దిలేటి జయ, కట్ట కళ్యాణి,పుట్ట జానకిరాణి, రుపాదేవి, సోంపాక నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

- పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ




**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 5, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర మాదిగ ఆధ్వర్యంలో తెలగవరం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు ధరింపజేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏపూరి మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో గాంధీ తో పాటు జైలుకెళ్లిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిగా అనేక పదవులు అధిష్టించి ఆ పదవులకే వన్నెతెచ్చిన మహామేటి జగ్జీవన్ రామ్ అని అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లను నేటి వరకు దళితులకు అందటానికి ఆయన కొనసాగించిన నిరంతర పోరాటమే సాక్ష్యం అని ఆ మహనుభావుని అడుగుజాడల్లో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు..

## పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం లో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## దర్గా గంధం ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ సమీపంలోని పూజారి బోడ బాబు జిందేషా మాదార్ బాబా దర్గా లో గంధం ఉత్సవాలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బీర్ల ఐలయ్య కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ మాజీ సర్పంచ్ సీత శ్రీహరి విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య పార్టీ నాయకులు సత్యనారాయణ రమేష్ డప్పు కళాకారు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# జలం ఉన్న.. జనాలకు లేవు..





**ఖమ్మం / తల్లాడ: ఏప్రిల్ 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండల కేంద్రంలోని శివాలయం దగ్గర ఉన్న ఎదల చెరువులో ఉన్న బావి జలంతో నిండుగా ఉన్న జనాల అవసరాల మాత్రం తీర్చలేకపోతుంది. ప్రస్తుత భానుడి భగభగ తో అల్లాడిపోతున్న జనాలు నీళ్ల కరువుతో మరింత ఇబ్బందులు పాలవుతున్నారు. కనీస అవసరాలకు కూడా సరిపోయే అంత నీరు సరఫరా కానీ స్థితిలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లాడ మండల కేంద్రంలో ఎదుళ్ళ చెరువులో ఉన్న బావి అనేక దశాబ్దాల చరిత్ర కలిగి ఉన్నది. అనేక దశాబ్దాల నుంచి తరతరాల ప్రజల యొక్క అవసరాలు తీరుస్తూ ఎంతగానో ఉపయోగపడింది. ఇంతటి ఎండాకాల తరుణంలో కూడా నీటికి ఇబ్బంది లేకుండా ప్రజల అవసరాలు తీర్చేది. ఒకప్పుడు ఇదే నీళ్లను ప్రజలు తాగేవారు కాలక్రమేన అవి అవసరాల నిమిత్తం వాడుకునేవారు కానీ ప్రస్తుత తరుణంలో ప్రజలకు ఉపయోగపడనీ పరిస్థితి నెలకొంది. గత కొద్ది సంవత్సరాల క్రితం పంచాయతీ సిబ్బంది మోటార్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు నీరు అందించారు కానీ మోటర్ల సమస్య వల్ల గత కొద్ది సంవత్సరాలుగా దానిని అలాగే వదిలేశారు. ప్రస్తుతం ఎండాకాల తరుణంలో ప్రజలు నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బావికి మోటర్ ఏర్పాటు చేసి నీటిని ప్రజలకు అందించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## తల్లాడలో ఘనంగా నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలు...

**అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ..**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )** జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం అనిల్ చౌదరి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందటానికి రామకృష్ణ చేసిన సేవలను వివరించారు. ఆయన రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, వేమిశెట్టి నున్న రామారావు, వారాల అజయ్, నున్న వెంకటేశ్వరరావు, ప్రకాష్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన జిల్లా మహిళా విభాగం నాయకురాలు నీరజారెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.** రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన.

భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సెక్రటరీ నీరజా వెంకటేశ్వర్ రెడ్డి గ్రామం వేములకొండ గారు..



## ఘనంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు




**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోనీ శనివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కేవీపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయంగా మాజీ ఉప ప్రధాని గా పలు అభివృద్ధి కార్యక్రమాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. అప్పట్లో రైల్వే రక్షణ వ్యవసాయ శాఖలలో అనేక మార్పులు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించారని ఈరోజు ఆయన్ని తలుచుకోవడం ఆయన జయంతికి నివాళులర్పించడం ఎంతో సంతోషదాయకమని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆయన జయంతిని కులమతాలకు అతీతంగా జరుపుకోవడం అనేది జరుగుతుందనీ ఆయన అన్నారు రాజకీయంగా మంత్రి పదవులు ఉప ప్రధాని పదవిని అనుభవించీ ఎన్నో సేవలు చేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు రాజేష్ నాయకులు బండారు శ్రీనివాసులు రమేష్ మీసాల ఎస్ లక్ష్మయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు.



**సీకె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని తొర్రూరు చౌరస్తా లో మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడుపల్లెర్ల రామచందర్. ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ హాజరై జయంతి వేడుకలు నిర్వహించినారు. దుబ్బ రామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కులాల జీవనోపాధి మెరుగు చెందాలంటే రిజర్వేషన్ వారికి కల్పించాలని పోరాటం చేసిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త ఆయన ఆశయ సాధనాల కోసం బడుగు బలహీన వర్గాలు కట్టుబడి ఉండాలని త్వరలో ఆయన విగ్రహాన్ని తొర్రూరు చౌరస్తాలో ఏర్పాటు చేసే విధంగా ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులను అందరము కలిసికట్టుగా చొరవ తీసుకొని ఏర్పాటు చేస్తామని మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా తెలంగాణ ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి కృష్ణ. బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి. వలిగొండ మండలం తెలంగాణ పోరం అధ్యక్షులు మారగోని శ్రీను. మండల నాయకులు దుబ్బ దానయ్య చలిగంజి బిక్షపతి. పవన్ కుమార్. పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా నే...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,**భద్రాచలం నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.

హైదరాబాద్ తుక్కుగూడ ప్రాంతంలో జరగబోయే భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య.

మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం రాఘవ నిలయం, (రెడ్ల సత్రం) నందు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు , ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం సంబంధించి భద్రాచలం నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్లుగా నియమించబడిన టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మరియు జేష్ఠ సత్యనారాయణ చౌదరి ముందుగా నాయకులు కార్యకర్తలు అందరికీ పరిచయం చేసుకొని, కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంటరీ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని భద్రాచలం నియోజకవర్గం లో అత్యధిక మెజారిటీ పోరిక బలరాం నాయక్ కి అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కష్టపడాలని కోరడం జరిగింది,

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మరియు ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో దేశంలో అత్యధిక మెజారిటీ సీట్లు పొంది దేశంలో ప్రజా పరిపాలన అందించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని, మన గెలుపు గుర్రమైన పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో పార్లమెంటుకు పంపించి రికార్డు స్థాయి ఓట్లు నమోదు చేపించే విధంగా భద్రాచలం నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కష్టపడాలని అదేవిధంగా రేపు హైదరాబాద్ పరిసర ప్రాంతమైన తుక్కుగూడలో నిర్వహించదలచిన భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పథకాలపై ఆకర్షితులైన 50 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సమావేశానికి భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి సభ్యులు బ్లాక్ అద్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు....

## మొగిలిపాక గ్రామంలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విప్తర్ విందు ఏర్పాటు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల నాయకులు కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్ గౌడ్ మొగిలి పాక గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఏల్లయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు విప్తార్ విందు ఏర్పాటు చేసినారు నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదర అభిమానం కలిగి ఉండాలని మాట్లాడినారు.

# చలో తుక్కుగూడ...

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు.**



ఏప్రిల్ 6 నాడు జరిగే జన జాతర సభ విజయవంతం చేయాలని లిభువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ అరూరు గ్రామం . మాట్లాడుతూ. భువనగిరి పార్లమెంట్లోని ఏడు నియోజకవర్గాల యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బూతు స్థాయి నుండి కార్యకర్తలు ప్రజలను పెద్ద ఎత్తున తరలించి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కార్గే గారు శ్రీమతి సోనియా గాంధీ గారు రాహుల్ గాంధీ గారు . మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకత కంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు మన తెలంగాణ లో మన తుక్కుగూడలో ఈ విధంగా అయితే రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి 6 గ్యారంటీల మేనిఫెస్టో ఈ ప్రాంగణం నుండి విడుదల చేయడం జరిగింది అదేవిధంగా రేపు జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయాలని భువనగిరి లోక్ 7 నియోజకవర్గాల ఇన్చార్జిలను ,అదేవిధంగా జిల్లా అధ్యక్షులను, అసెంబ్లీ అధ్యక్షులను, మండల అధ్యక్షులను ఆదేశించడం జరిగింది.

# క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిల సమావేశం




**05ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి ((పెంచలయ్య)** శుక్రవారం ఉదయం ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్ నందు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో మరియు ఒంగోలు నగర కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసినారు సమావేశంలో రాబోయే ఎన్నికల్లో పాటించవలసిన నియమ నిబంధనలు గురించి తెలియజేసారు ఈ సమావేశానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బీజేపీ పార్టీల ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారు, పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులరెడ్డి గారు, షేక్ రియాజ్ గారు, యోగయ్య యాదవ్ గారు,నాయకులు మరియు కార్యకర్తలు..

## నేడు కొల్లాపూర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక





- బీఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం
- ముఖ్యఅతిథిగా వస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్
- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి
- ప్రతి గులాబీ కార్యకర్త ఆర్ఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- శాగాపూర్ మాజీ సర్పంచ్ మౌనిక తిరుపతి యాదవ్



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**కొల్లాపూర్ నియోజక వర్గ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ 6వ తేదీ అనగా శనివారం నేడు ఉదయం 11:00 గంటలకు కొల్లాపూర్ ఎస్ ఎం గార్డెన్ నందు కొల్లాపూర్ నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి శగ పూర్ గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరు కావాలని శాగా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ మౌనిక తిరుపతి యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బీఆర్ఎస్ నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి తదితర రాష్ట్ర నాయకులు హాజరవుతారు కావునా శాగా పూర్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు తెలిపారు

## అణగారిన ప్రతి పౌరుడికి ఆదర్శం ఆయన వ్యక్తిత్వం..

- బలహీనుడి ఎదుగుదలకు ఆయన స్ఫూర్తిదాయకం..
- బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘన నివాళి.



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రాం గారి జయంతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొని స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని స్వాతంత్ర సమరయోధులు మహనీయులు సమాజ సేవకులు ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంఛార్జ్ శ్రీమతి దీపాదాస్ మున్షీ , రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గార్లతో పాటు కలిసి పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి

## మీకు ఎటువంటి సమస్య వచ్చిన అండగా ఉంటా



- టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్

**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**శుక్రవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ లోని ప్రకాశం కాలిని నందు టీడీపీ నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ మీకు ఏటువంటి సమస్య వచ్చిన మీకు అండగా వుంటాను అని తెలియజేసారు.గత టీడీపీ ప్రభుత్వం లోనే మీకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగినది, రేపు వచ్చేది టీడీపీ ప్రభుత్వం కనుకా మీకు ఏటువంటి పని కావాలి అన్న నేను చేయడానికి సిద్ధంగా వున్నాను తెలియజేసారు. ఈ కార్యక్రమం లో షేక్ ఫతాన్ మొహమ్మద్ ఖాన్,కామేపల్లి శ్రీనివాసరావు, కొరారి నాగేశ్వరావు,షేక్ అల్లా భక్షు,షేక్ మస్తాన్,మత పెద్దలు పాల్గొనడం జరిగినది.

# పేదలకు రంజాన్ కిట్ల పంపిణీ

**వితరణ చాటిన మాస్టర్ సోషల్ సర్వీస్**

**కిట్లను అందజేసిన సయ్యద్ గౌస్ మెహియిద్దీన్**

**05 ఏప్రిల్ సీకే ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ప్రకాశంజిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన మాస్టర్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. శుక్రవారం నాడు పట్టణంలోని దాదాపు రెండు వందల కుటుంబాలకు మాస్టర్ సోషల్ సర్వీస్ సమస్త తరుపున సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఈ రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, పప్పు, వంటనూనేతోపాటు పండుగను ఆనందంగా చేసుకొనేందుకు వాడే అన్ని రకాల వస్తువులతో కూడిన రంజాన్ కిట్లను ఆయన అందజేశారు. రంజాన్ ఉపవాసం పరమార్థం పేదల ఆకలిని తెలుసుకోవడం, ఉన్నవారు తమ వద్దనున్న కొంత మొత్తాన్ని పేదలకు పంచడం అని ఆయన పేర్కొన్నారు. పేదల ఆకలిదప్పులను ఉపవాసం ఉండి తెలుసుకోవడమే పవిత్ర రంజాన్ మాస ఉపవాసాల అసలు ఉద్దేశమన్నారు. పేదల హక్కులను కూడా నెరవేర్చే బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. ఆ హక్కులను నెరవేర్చే క్రమంలో తమ మాస్టర్ సోషల్ సర్వీసెస్ తరుపున గత ఏడుళ్లుగా ఈ రంజాన్ కిట్ల పంపిణీ చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలా పంపిణీ చేయడంతో రంజాన్ మాసం అసలు ఉద్దేశాన్ని నెరవేర్చినట్లుగా తాను సంతోషంగా ఏడాది మొత్తం గడుపుతానని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేస్తామన్నారు.



## జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మహిళా విభాగం సెక్రెటరీ నీరజారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.** జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన.

భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సెక్రటరీ నీరజా వెంకటేశ్వర్ రెడ్డి గ్రామం వేములకొండ గారు..

# మహిళలతో మమేకం స్త్రీ శక్తీ తో శచీదేవి



**05ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**స్థానిక 15వ డివిజన్ పరిధిలోని రాంనగర్ నందు మహిళలతో మమేకం స్త్రీ శక్తి తో శచీదేవి బాలినేని కావ్య ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అదేవిధంగా గౌరవనీయులు మన ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి బాలినేని శ్రీనివాస రెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్ను కోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గారు, డివిజన్ అధ్యక్షులు,మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు వాసాన్న అభిమానులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ.

**సీకే న్యూస్ వరిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బా రామకృష్ణ ఈరోజు బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకలు పాల్గొని ప్రొద్దుటూరు గ్రామంలో 9 గంటలకు బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

తర్వాత వలిగొండ మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో మండల నాయకుల సమక్షంలో బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

తదనంతరం జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ బడుగు బలహీన వర్గాల కులాలవారి కోసం నిరంతరం శ్రమించిన పోరాట యోధులు అని అన్నారు ఆయన ఆశయ సాధనాలు సాధించాలని కోరినారు.

## వైసీపీ పార్టీ తోనే రాష్ట్రం అభివృద్ధి- బాలినేని ప్రణీత్ రెడ్డి



**05 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)**రాష్ట్రము అభివృద్ధి చెందాలంటేవైసీపీ పార్టీ తోనే సాధ్యం అవుతుందని బాలినేని ప్రణీత్ రెడ్డి అన్నారు శుక్రవారం కొత్తపట్నం మండలం మన్నూరు పెద్ద పాలెం నుంచి టీడీపీ మరియు జనసేన నుంచి బాలినేని ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 100 మంది చేరటం జరిగింది ఈ కార్యక్రమానికి అభిమానుల నాయుకులు పాల్గొన్నారు

## చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడు

**టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్**



**05ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**జనం కోసం జనార్ధన్ కార్యక్రమంలో శుక్రవారం ఒంగోలునగరంలోని 27వ డివిజన్ నందు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో భాగంగా లిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లిమహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు,డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ రియాజ్,యోగయ్య యాదవ్,పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి,కామేపల్లి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరావు,పి వెంకటేశ్వరెడ్డి,బండారు మాధన్,జూటూరి కృష్ణ ,డివిజన్ అధ్యక్షులు బోయపాటి తూము రాజష్, పప్పు శ్రీను, తూము సుబ్బారావు,బొల్లినేని వాసు,టీడీపీ/జనసేన /బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ విప్ కు నూతన తెలుగు నామ సంవత్సర పంచాంగము , తిరుపతి లడ్డును అందించిన డాక్టర్ వంగపల్లి..



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 05 :**మరో నాలుగు రోజుల్లో రాబోతున్న నూతన తెలుగు సంవత్సరం ఉగాది క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి.అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ..శాసన సభ్యునిగా ఎన్నికైన నాలుగు మాసాల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ తన వద్దకు వచ్చే ప్రజలకు నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్న ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారికి ఈరోజు నూతన సంవత్సర పంచాంగము ,తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని బహుకరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తాం

- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి 116 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు




**05ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )** నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని స్థానిక విక్టోరియా రీడింగ్ రూమ్ ముందర ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో డా.జి బాలస్వామి, న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్లు అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వై .నాగశేష యాదవ్, న్యాయవాది మునుస్వామి, పాత్రికేయుడు లెజెండ్ శ్రీనివాసులు, దళిత నాయకుడు సర్వేర్ సర్వయ్య తదితరులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

# బాబూ జగ్జీవన్ రామ్.. సమతావాది.. సంస్కరణవాది



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుశాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కప్పర గళ్ళ పోశయ్య గారి ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు, బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పర గళ్ళ కరుణాకర్ గారు ఘట్కేసర్ మండల్ బిజెపి అధ్యక్షులు ప్రవీణ్ రావు గారితో కలిసి పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం మిఠాయి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం,అంటరానితనం నిషేధం,జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ గారు. సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు. దళితుల అభ్యున్నతికై పని చేస్తూ వారిని సామాజికంగా బలవంతుల్ని కావించే సాంస్కృతిక ఉద్యమాలూ నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే కలకత్తాలో గురు రవిదాస్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ సాంస్కృతిక పునరుజ్జీవనానికి పాటు పడ్డారు. మరోవైపు గాంధీ వంటి మహనీయుల ప్రోద్బలంతో స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ..తన జాతి జనులు సైతం ఉద్యమంలో పాల్గొనేట్టు ప్రేరేపించారు. దేశ చరిత్రలో 'బాపూజీ'గా ప్రజలు పిలుచుకున్న నాయకులు ఇద్దరే. అందులో ఒకరు మహాత్మాగాంధీ కాగా, మరొకరు బాబూ జగ్జీవన్‌రామ్. ఆయన సామాజిక న్యాయ సాధకుడిగా యోధునిలా పనిచేశారు. తన 28వ ఏటనే బిహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కి ఎంపికై అణగారిన వర్గాల సమాఖ్య తరఫున వారి గొంతును వినిపించారు. ఈ క్రమంలోనే 1935లో 'హామండ్ కమిషన్' ముందు హాజరై మొదటిసారిగా అంటరాని వర్గాలకు ఓటుహక్కు కావాలని డిమాండ్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ఎల్లసాని నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు రామచందర్,కప్పర గళ్ళ సురేష్, ఆంజనేయులు, నర్సింగ్, అనిల్, వినోద్, మహేందర్, శ్రీకాంత్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం నాయకులు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని మర్యాద పూర్వకంగా కలిసిన వడ్డెర సంఘం నాయకులు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో, బహిరంగ సభలో వడ్డెరలను ఎస్టీల చేరుస్తామని ప్రకటించారు. ఈ విషయమై భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రావుకి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి మా యొక్క సమస్యను తీసుకువెళ్లి వడ్డెర సంఘం ని ఎస్టీల్లో కలపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అరికెలు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీనివాస్, బొలిశెట్టి రంగారావు, సాయిబాబు, నాగరాజు, వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు గుంజ గురవయ్య తదితరులు పాల్గొన్నారు..

## నిషేధిత గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ మహిళ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 05:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మవరపు పాడు తండాకు చెందిన గుగులోతు విజయ భర్త సైదా వయసు (40) సంవత్సరాలు కూలీ పనులు చేసుకుంటూ కాలం గడుపుతూ రోజువారిగానే కూలి పని కోసం వెళుతుండగా అందులో కొంతమంది ఆమె స్నేహితుల ద్వారా గంజాయి తనకు త్రాగుడు అలవాటు అయిందని కూలి పనిలో వచ్చే డబ్బులు సరిపోనందున ఆమె గంజాయి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో కొంతకాలంగా తెలిసిన వ్యక్తి దగ్గరనుండి నిషేధిత గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి దానిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి జగ్గయ్యపేట టౌన్ నుండి తీసుకొని ప్యాసింజర్ ఆటోలలో వస్తూ చింతలపాలెం మీదుగా మహిమ సిమెంట్ ఫ్యాక్టరీ లోని కూలీలకు మరియు అవసరమైన వ్యక్తుల వద్దకు వెళ్లి ఎక్కువ రేటుకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నాదని రోజు మాదిరిగానే ఆమె దుర్గా అనే మహిళ దగ్గర నుండి ఈ నిషేదిత గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ గంజాయిని తీసుకొని జగ్గయ్యపేట మీదుగా చింతలపాలెం గ్రామ బస్టాండ్ సెంటర్ వద్దకు రాగా పోలీస్ వాహన తనిఖీలో భాగంగా ఆమె ఆటోల వద్ద ఉండడంతో వెంటనే తనిఖీ చేయగా ఆమె వద్ద 200 గ్రాముల గంజాయి పట్టుబడి చేయడం జరిగిందని చింతల పాలెం ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మంత్రి జూపల్లి




**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**
ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు చేసే ముస్లిం సోదరులకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లా వేళల సుఖ,సంతోషాలతో ఉండాలని ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం వారికి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి జూపల్లి ని ముస్లిం మత పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ ముస్లిం మత పెద్దలు,ముస్లిం మత ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధులు,యువకులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆమంచి ఘన నివాళులు





**ఎప్రిల్ 5 సి కె న్యూస్ రిపోర్టర్ (రవికుమార్ గోగులమూడి)** బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా చీరాల ముక్కోణం పార్క్ సెంటర్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని స్మరించుకుంటు వారి జయంతి సందర్భంగా ఆ ప్రజా నాయకుడికి ఘన నివాళులు అర్పించారు. .

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆమంచి అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఆమంచి కృష్ణమోహన్ అభిమానులు కాబోయే చీరాల ఎమ్మెల్యే అని నినాదాలు చేశారు.

## రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా దేశ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఏప్రిల్ 5** చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక రాజీవ్ స్మారక భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయమే ఊపిరిగా, అట్టడుగు అణగారిన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్వాతంత్ర సమర యోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షితతో అఖండ భారతానికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, చిట్టంపల్లి శ్రీనివాసరావు, ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, మాజీ ఎంపిటిసి మల్కాపురం నరసింహ, రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి నల్ల నరసింహ,సీనియర్ నాయకులు చింతల సాయిలు,ఎస్సీ సెల్ బ్లాక్ అద్యక్షులు ఊదరి నరసింహ,ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ కుర్నాల వెంకటేశం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అంగోతు శ్రీనివాస్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, మసనం శ్రీనివాస్, బెడదం లింగస్వామి, తగరం నాగరాజు,కోడి కృష్ణ, కందగట్ల చరణ్, జొన్నగంటి మహేష్, ఊదరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి బస్ యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా నాయకులు.




**ఎప్రిల్ 5 సి కె న్యూస్ ఒంగోలు (రవికుమార్ గోగులమూడి)** ఏప్రిల్ 7వ తేదీన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన మార్కాపురం లో జరగనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఏర్పాట్లను.. సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురామ్, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,జంకే వెంకట రెడ్డి ,సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు మొదలగు జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు.